విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆదివారం 17, ఆగస్టు -2025 4 పేజీలు

నేటి నుండి సిపిఐ నెల్లూరు జిల్లా మహాసభలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : 17,18,19 తేదీలలో నెల్లూరు నగరంలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలు.భారత కమ్యూనిస్టు పార్టీ ఒక చరిత్ర కలిగినటువంటి పార్టీ దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని దేశం కోసం ప్రాణార్పణ చేసినటువంటి పార్టీ ఎన్నో పోరాటాల ద్వారా భారతదేశంలో పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తిచేసుకుని ఒక నిర్మాణ పరంగా

2 లో

సర్దార్ గౌతు లచ్చన్న జీవితం ఆదర్శనీయం

నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ఉద్ఘాటన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న జీవితం నేటి తరానికి ఆచరణీయమని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ తెలిపారు.శనివారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత గౌతు లచ్చన్న చిత్రపటానికి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి వెంకట లక్ష్మమ్మ, ఇతర బీసీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం గౌతు లచ్చన్న ఏవిధంగా పోరాడారో అదే విధమైన పోరాటపటిమ సమాజంలోని రుగ్మతలను తొలగించడానికి సైతంచూపారని కొనియాడారు. గాంధేయవాది అయిన గౌతు లచ్చన్న అంటరానితనం, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. హరిజన సేవాసంఘాన్ని స్థాపించి, హరిజనుల కోసం రాత్రి పాఠశాలలు ప్రారంభించి, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చురుకుగా పనిచేశారని తెలిపారు. అలాగే రైతులు, గిరిజన సంఘాలకు అండగానిలిచారన్నారు. సమాజ నిర్మాణం కోసం వారు చేసిన అవిరళ కృషిని భావితరాల వారు ముందుకు తీసుకెళ్ళాల్సిన అవసరం ఎంతైనా

2 లో

మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం : మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నాణ్య మైన విద్య లేకఎంతోమంది ప్రతిభ కలిగిన విద్యార్థులు చదువు కోలేకపోతున్నారనివారికి కార్పొరేట్ తరహాలో విద్యను అందించడమే తన లక్ష్యమని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు నగరంలోని 15 ఉన్నత పాఠశా లలను విఆర్ హైస్కూల్ తరహాలోనే అభివృద్ధి చేస్తానన్నారు. శనివారం నగరంలోని 9 వ డివిజన్ లోని చిన్న బాలయ్య ,14 వ డివిజన్ లోని మల్లెల సంజీవయ్య , 45 వ డివిజన్లోని నగరపాలక ఉన్నత పాఠశాలలను మంత్రి పరిశీలిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టా మన్నారు. రాబోయే జూన్ నాటికి నగరంలోని 15 ఉన్నత పాఠ శాలలను అన్ని హంగులతో పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పి 4 విధానంలో అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామ న్నారు. కేంద్ర ప్రభుత్వ నూతన విద్యా విధానం అనుసరించి నర్సరీ

నుండి 12వ తరగతి వరకు ఒకే ప్రదేశంలో పాఠశాలలు ఉండే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఇందుకోసం ప్రతి స్కూల్లో 40 గదులు అవసరమన్నారు. త్వరలోనే ఎస్టిమేట్స్ తయారు చేయించమని ఆదేశించామన్నారు. అలాగే నిన్న ప్రారంభించిన స్త్రీ శక్తి పథకానికి మహిళల నుంచి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. మహిళల ఆనందానికి హద్దులు లేవని తెలిపారు. రాష్ట్రంలో ఖజానా లేకపోయినా చంద్రబాబు గారి అపార అనుభవంతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారన్నారు ..అదేవిధంగా నెల్లూరు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. నగర ప్రజలకు మంచినీటి సౌకర్యంతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు అంతేకాకుండా కాలువలకు ఇరువైపులా గోడలు నిర్మించి, స్లాబు సైతం వేస్తామని అప్పుడు మాత్రమే దోమలు లేని నగరంగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందన్నారు. నగరంలోని అల్లీపురం, దొంతాలి తదితర ప్రాంతాలలో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన చెత్తను రాబోయే కొద్ది రోజుల్లో పూర్తిస్థాయిలో తొలగిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఏసీ నగర్లోని మల్లెల సంజీవయ్య పాఠశాలలో కరాటే సాధన చేస్తున్న విద్యార్థులతో మంత్రి ఫోటోలు దిగి వారికి మెరిట్ సాధించిన కరాటే విద్యార్థులకు మెడల్స్ అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్ తో పాటు టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజి, 9వ డివిజన్ పాకాల పెంచలయ్య,నాగేశ్వరరావు, సురేష్, సుబ్బలక్ష్మి, మంగమ్మ,14 డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ పసుపులేటి మల్లికార్జున, క్లస్టర్ ఇంచార్జ్ ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, 15వ డివిజన్ ప్రెసిడెంట్ చౌదరి..45వ డివిజన్ పుట్ట అజయ్ రెడ్డి..వేనాటి శ్రీకాంత్ రెడ్డి పోకల రవి ఎద్దు మహేష్. టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

పండుగ వాతావరణంలో మహిళలకు ఉచిత బస్సు ప్రారంభం :మంత్రి నారాయణ,ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మహిళలకుఉచిత బస్సు ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా మహిళా స్వావలంబన దిశగా కూటమి ప్రభుత్వ ప్రయాణం కొనసాగుతుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.శుక్రవారం నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ లో స్త్రీ శక్తి పథకాన్ని పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్ తోడు రాగా మంత్రి నారాయణ లాంఛనంగా ప్రారంభించారు. పండుగ వాతావరణంలో ప్రత్యేకంగా అలంకరించిన బస్సులను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి అదే బస్సులలో ర్యాలీగా నవాబ్ పేట వరకు ప్రయాణించారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి మద్రాస్ బస్టాండ్, వి ఆర్ సి సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, బోసు బొమ్మ సెంటర్, ఆత్మకూరు బస్టాండు, స్టోన్ హౌస్ పేట తదితర ప్రాంతాల మీదుగా కొనసాగిన ర్యాలీలో దారిపొడుగునా ప్రజలందరూ ముఖ్యంగా మహిళలు హర్షధ్వానాలతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,ఆర్టీసి జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, నాయకులు గిరిధర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఆర్ టి సి ఈడీ నాగేంద్ర ప్రసాద్, జిల్లా ప్రజా రవాణా అధికారి షామీమ్ తదితరులు బస్ లో ప్రయాణించారు.అనంతరం ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు

2 లో

సహకార బ్యాంకులను బలోపేతం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పాలక వర్గాలు లేక నిర్వీర్యమైన సహకార రంగాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యంతో వవ్వేరు కో ఆపరేటివ్ బ్యాంక్, బుచ్చి అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటి, దామరమడుగు అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీలకు చైర్మన్ల నియామకం చేపట్టామన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని కె ఎల్ ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన కో ఆపరేటివ్ బ్యాంకుల త్రిసభ్య కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వవ్వేరు కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మెన్గా దొడ్ల విజయలక్ష్మి, బుచ్చి అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటి ఛైర్మెన్గా ఏటూరి శివరామ కృష్ణారెడ్డి, దామరమడుగు అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీ ఛైర్మెన్గా రెన్నంగట్ల సిద్దార్ధ రెడ్డిచే ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రతి సహకార బ్యాంక్ కు చైర్మెన్ తో పాటు ఇద్దరేసి డైరెక్టర్లను నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సహకార బ్యాంకింగ్ వ్యవస్థ పటిష్టంగా వుంటే రైతులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. కో ఆపరేటివ్ బ్యాంకుల ద్వారా రైతులను ఆదుకుంటామన్నారు. క్రాప్ లోన్స్ లాంటి షార్ట్ టర్మ్ రుణాలే కాకుండా లాంగ్ టర్మ్ లోన్స్తో పాటు రైతుల నుంచి ధాన్యసేకరణ, ఫెర్టిలైజర్

2 లో

సర్దార్ గౌతు లచ్చన్న జీవితం ఆదర్శనీయం

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. గౌతు లచ్చన్న జయంతిని రాష్ట్ర పండుగగా నిర్ణయించిన ప్రభుత్వానికి తమ కృతజ్ఞతలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి, జిల్లా టూరిజం అధికారి ఉషశ్రీ, మత్స్యశాఖ జెడి కె.శాంతి, బీసీ నాయకులు జనార్ధన్ రాజు, జనార్ధన్ గౌడ్ , ఉప్పు భాస్కర్,పద్మజా యాదవ్,శ్రీనివాసులు , శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

సహకార బ్యాంకులను బలోపేతం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

సరఫరాలో కీలక పాత్ర పోషించే కో ఆపరేటివ్ బ్యాంకులను బలోపేతం చేసుకోవాల్సిన బాధ్యత రైతులపై వుందన్నారు. అందుబాటులో వుంటూ రైతుల అవసరాలు తీర్చడంలో చొరవ తీసుకోవాలని కొత్తగా పదవీ బాధ్యతలు చేపట్టిన కో ఆపరేటివ్ ఛైర్మెన్లను కోరారు. తన నమ్మకాన్ని వమ్ము చేయవద్దని చైర్మన్లు, త్రిసభ్య కమిటీ సభ్యులను కోరారు. రైతన్నల ప్రయోజనాలు కాపాడుతూ పదవులకు వన్నె తేవాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తలపెట్టిన పి4 కార్యక్రమ విజయవంతంలో భాగస్వాములై పేదరిక నిర్మూలనుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆపరేటివ్ అధికారి గుర్రప్ప, బుచ్చిరెడ్డి పాళెం మండల రూరల్ అర్బన్ మండల అధ్యక్షులు బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు టంగుటూరి మల్లారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, బత్తల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో మహిళలకు ఉచిత బస్సు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం అందించిన 10 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా 1900 కోట్ల వ్యయం అవుతుందని, అయినప్పటికీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నామన్నారు. నెల్లూరు జిల్లాలో సరాసరిన ప్రతిరోజు 61 వేలమంది మహిళలు ప్రయాణాలు చేస్తుంటారన్నారు. ఈ పథకం అమలు ద్వారా మహిళా ప్రయాణికుల సంఖ్య లక్షకు చేరుతుందన్నారు. అయినప్పటికీ ప్రజలకు పిల్ల నెల్లూరు జిల్లాకు సంబంధించి ఇచ్చిన ప్రతి హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామని మంత్రి తెలిపారు. పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని, మహిళల సంతోషాన్ని బస్సు ప్రయాణంలో స్వయంగా చూసామన్నారు. సంక్షేమంతో పాటు అపార అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నేతృత్వంలో అభివృద్ధి దిశగా రాష్ట్రం పయనిస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి వచ్చిన ప్రతిసారి కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల మంత్రులను కలసి రాష్ట్రానికి మేలు చేసే వివిధ పథకాలను అందించవలసిందిగా కోరుతుంటారని తెలిపారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఈరోజు మహిళలకు పండుగ రోజన్నారు. సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు అని అన్నారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు స్వేచ్ఛ, స్వాతంత్రం ఆత్మాభిమానం కోసం స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తున్నామని, ఈ పథకం అమలులో ఇతర రాష్ట్రాలలో వచ్చిన ఇబ్బందులను పరిశీలించి, వాటిని అధిగమించి రాష్ట్రంలో అమలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మేయర్ భానుశ్రీ పాల్గొన్నారు.

నేటి నుండి సిపిఐ నెల్లూరు జిల్లా మహాసభలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీభారతకమ్యూనిస్టుపార్టీనిర్మాణంలభాగంగా ప్రతి మూడు సంవత్సరాలకి శాఖ,మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర మహాసభలు జరుపుకోవడం నిర్మాణపరంగా జరుగుతుందన్నారు. అందులో భాగంగా 17, 18,19 తేదీ నెల్లూరు నగరంలో కోటమిట్ట షాదీ మంజిల్ లో జిల్లా మహాసభలు జరుగును ఈ జిల్లా మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ,రైతు సంఘం జాతీయ కార్యదర్శి రావుల వెంకయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, ఈశ్వరయ్య, హరినాథ్ రెడ్డి,ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకట్ సుబ్బయ్య పాల్గొంటారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం పది గంటలకు నెల్లూరు నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గల మహబూబ్ ఖాన్ పార్కు వద్ద నుండి ప్రదర్శన బయలుదేరి కోటమిట్ట షాది మంజిల్ వరకు జరుగుతుందని అనంతరం షాదీ మంజుల్లో బహిరంగ సభ జరుగుతోంది అదేవిధంగా 18వ తేదీ ప్రతినిధుల సభ జరుగుతుంది. అలాగే సిపిఐ28 వ రాష్ట్ర మహాసభలు ఒంగోలు నగరంలోఆగష్టు 20-25వరకు జరుగుతాయి. ఈ సందర్భంగా 23వ తేదీ బహిరంగ సభ ప్రదర్శన జరుగుతోంది. జిల్లా మహాసభలలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని మహాసభలను జయప్రదం కావాలి అని కోరుతు నగరం లోని ఆత్మకూరు బస్టాండ్, గాంధీ బొమ్మ, సంతాపేట,విఆర్సి సెంటర్, కోటమిట్ట తదితర ప్రాంతాలలో సిపిఐ జెండాలతోఅలంకరించడమేకాకజాతీయ, రాష్ట్ర నాయకులకు స్వాగతం పలుకుతూ బ్యానర్లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

అవార్డు విధి బాధ్యతను మరింత పెంచింది

విశాలాంధ్ర-సంబేపల్లె: 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తనకు అందిన అవార్డు విధి బాధ్యతను మరింత పెంచిందని సంబేపల్లె ఎస్సై భక్తవత్సలం శనివారం తెలిపారు. సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న తన సేవలను గుర్తించి ప్రశంస పత్రం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా కేంద్రం రాయచోటిలో జిల్లా పోలీస్ పేరెడ్ గ్రౌండ్ నందు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో నీతి నిజాయితీగా పనిచేసినప్పుడే ఎంతో గర్వంగా ఉంటుందన్నారు. ఈ ప్రశంస లభించడం విధుల పట్ల తనమీద మరింత బాధ్యతను పెంచినట్లు తెలిపారు.

అంతర్రాష్ట్ర మరుబోట్లనిరోధానికి మత్స్యకారనాయకుల కార్యాచరణ ప్రణాళిక

విశాలాంధ్ర-బిట్రగుంట : ఆంధ్ర రాష్ట్ర తీరంవెంబడి సముద్రాన్ని నమ్ముకుని చిన్నచిన్నబోట్లతో చేపలువేటచేసి జీవనంసాగిస్తున్న మత్స్యకారులను, తమిళనాడుకు చెందినకరైకల్, పాండిచ్చేరి, చెన్నై ప్రాంతాలనుండివచ్చి పెద్దపెద్ద మరబోట్లతో ఆంధ్రతీరానికి అతి సమీపంలో వేటచేసి తీవ్రంగా నష్ట పరుస్తున్నారు. ఈ విషయమై ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వఅధికారులకు మొరపెట్టుకున్న ప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో, శనివారం సాయంత్రం బోగోలు మండలంలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన మత్స్యకార నాయకులతో భవిష్యత్తు కార్యాచరణప్రణాళికపై చర్చించారు. ఈక్రమంలో ఇటీవల ముత్తుకూరుకు చెందిన మత్స్యకారులు ప్రాణాలకు తెగించి ఒక మరబోటును పట్టుకోవడం జరిగింది. బోటులోఉన్నసామగ్రితో కలిపి దానివిలువ సుమారురెండు కోట్లుఉంటుంది. దానిని ప్రస్తుతం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్లో భద్రపరిచారు. తదుపరిదాని వినియోగం,భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికపై రాష్ట్రంలోని అన్నిమత్స్యకార సంఘాల నాయకులు సంఘటితంగాప్రజా ప్రతినిధులపై ఒత్తిడితెచ్చి, అంతర్రాష్ట్ర మరుబోట్లనిరోధానికి అవసంమైతే పార్లమెంటులో ఒకచట్టం చేసేలా చర్యలు చేపట్టాలని నిర్మూలించారు. అందుకు అవసరమైన నిధులు,విధులు విషయమై సమగ్రంగాచర్చించారు. పైకార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి వచ్చిన మత్స్యకార సంఘాల నాయకులు, స్థానిక మత్స్యకార నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరోజులో వంద కేసులు

విశాలాంధ్ర - నెల్లూరు : రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జిల్లా పోలీసు శాఖ చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఈ వారం అతి వేగంపై తనిఖీలు చేపట్టారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా గురువారం రాత్రి 9 గంటల నుంచి 11 గంటల వరకు వాహనాలు తనిఖీ చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక వేగంతో వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేశారు. వంద కేసులు నమోదు చేసి, రూ.1,06,500 అపరాధ రుసుం విధించారు. జాతీయ రహదారి ప్రవేశం, నిష్క్రమణ, ప్రధాన కూడళ్లు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్ల వద్ద దాదాపు 1410 వాహనాలను తనిఖీ చేశారు. జిల్లావ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలోని 53 లాడ్జీల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ జి.కృష్ణకాంత్ మాట్లాడుతూ వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు విధించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు.

దిగజారుడు రాజకీయాలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

రాజకీయంగా ఢీ కొట్టలేక మిథున్ రెడ్డి పై తప్పుడు కేసు.

సమాచార హక్కు చట్టం అధ్యక్షులు.మద్దిరాళ్ళ మల్లికార్జున

విశాలాంధ్ర-పీలేరు: పట్టణకేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో రాజమండ్రి సెంట్రల్ జైల్లో అక్రమ నిర్బంధంలో ఉన్న రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డికి అంతా మంచి జరగాలని, త్వరగా సచ్చీలుడుగా బయటకు రావాలని, ఎంతో భక్తి శ్రద్ధలతో, ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ అయ్యప్ప స్వామి దీక్ష మాలను ధరించి స్వామి వారిని పీలేరు నియోజకవర్గ సమాచార హక్కు చట్టం అధ్యక్షులు.మద్దిరాళ్ళ మల్లికార్జున ప్రత్యేకంగా పూజలుచేసి ప్రార్థించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు శ్రీ అయ్యప్ప స్వామి చల్లని చూపుతో మనోధైర్యంగా, ఆయురారోగ్యాలతో పాటు కూటమి ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులలో నిర్దోషిగా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. నీతి, నిజాయితీ,విశ్వనీయత, నిబద్ధతకు మారు పేరుగా, ప్రజా సేవకు అంకితమై, ప్రజల కోసం కష్టపడి పనిచేస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాభిమానాన్ని సంపాదించుకున్న నాయకుడు మిద్దున్ రెడ్డి అని పేర్కొన్నారు.రాజకీయం"అనేది ఎవరు జాగీరు కాదని, పదవులు శాశ్వతం కాదని, ప్రజలు అవకాశం ఇచ్చినప్పుడు మంచి చేయాలని, వారి మనసుల్లో స్థానం పొందాలి అని, అరాచకాలు చేసుకుంటూ పోతే ప్రజల్లో తెగింపు" విప్లవం " వస్తుందన్నారు. ఇంకెంతకాలం ఈ కక్ష సాధింపు రాజకీయాలు, ఎల్లకాలం మీ ప్రభుత్వంమే అధికారంలో ఉంటుందా? ప్రభుత్వం మారదా? అప్పుడు మీ పరిస్థితి ఏమిటి? రేపు ప్రతి యాక్షన్ కి రియాక్షన్ ఉంటుందని, 2029 లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని,వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కాకాని పూజితమ్మను కలిసిన యాదవ సంఘం నేతలు

విశాలాంధ్ర -మనుబోలు : మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కూతురు రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రసిడెంట్ కాకాణి పూజితను యాదవ సంఘం నేతలు శనివారం కలిశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణాష్టమి పండగ రోజున యాదవ సోదరులు అందరు కలిసి రాధా కృష్ణ దేముదుని కాకాణి పూజితకిఇచ్చి శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది, కాకాణికి వారి కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఎపుడు ఉండాలని కోరుకుంటూ,రానున్న రోజులో కాకాణి అత్యధిక మెజారిటీతో గెలుపొంది మరల మంత్రివర్యులు అవుతారని, కాకాణి పూజిత రానున్న రోజులో ఇంక ఉన్నత పదవులు పొందాలని మనస్ఫూర్తిగ కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధ్యక్షులు చేందులూరు శ్రీనివాసులు యాదవ్, రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీ ఆవుల తులసి రామ్ యాదవ్, యువజన విభాగం నాయకుడు గుర్రం ప్రభాకర్ యాదవ్, స్కూల్ కమిటీ మెంబెర్ ఆవుల జగదీష్ యాదవ్, గుర్రం ప్రేమ్ కుమార్ యాదవ్, గుర్రం ప్రసాద్ యాదవ్,గుర్రం లోకేష్ యాదవ్ ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-మదనపల్లె: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెంది, ముళ్లకంపల్లో పడి ఉండడం కలకలం రేపుతోంది. ఈ సంఘటన శనివారం ఉదయం సిటియం గ్రామంలో వెలుగు చూసింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. సుమారు 40 నుంచి 45 సంవత్సరాల వయసున్న ఒక వ్యక్తి డ్రాయర్ మినహా పూర్తి నగ్నంగా కాళ్లు, చేతులు కట్టేసి ఉన్న స్థితిలో, రైల్వే ట్రాక్ పక్కన పడి మృతి చెందాడు. ఉదయాన్నే స్థానికులు గమనించి తాలూకా పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఎవరో గుర్తు తెలియని ప్రయాణికుడు రైల్లో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు కింద పడి చనిపోయాడని భావించి తమకు సంబంధం లేదని రైల్వే పోలీసులకు సమాచారం అందించి. వెళ్లిపోయారు. అయితే సంఘటన స్థలాన్ని బట్టి చూస్తే మృతుడి చేతులు, కాళ్లు కట్టేసిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒంటిపైన రక్త గాయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయితే ఇతను రైల్లో నుంచి పడి గాయపడి చనిపోయాడా, లేక ఎవరైనా హత్య చేసి ఇక్కడ పడేసారా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. స్థానికులు సైతం ఎవరో హత్య చేసి ఇక్కడ పడేసి ఉంటారని అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. తాలూకా పోలీసులు మాత్రం ఇది ముమ్మాటికీ హత్య కాదని, ప్రమాదవశాత్తు కదులుతున్న రైల్లోనుంచి పడిపోయి చనిపోయాడని అంటున్నారు. రైల్వే పోలీసులు అనుమానాస్పద స్థితి మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ : ఒకరికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర-రాపూరు:మండలంలోని గిలకపాడు సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. శనివారం గిలకపాడు సమీపంలోని భాష క్రషర్ వద్ద క్రషర్లు పనిచేస్తున్న గిరి శ్రీధర్ తండ్రి గిరి నారాయణ అను అతను రాపూరు నుండి తన డ్యూటీ నిమిత్తం టిన్09 సిఈ 8582 నంబర్ గల బైక్ పై క్రషర్ వద్దకు బయలుదేరాడు. అదే సమయంలో రైల్వే కోడూరు నుండి నెల్లూరుకు రిజిస్ట్రేషన్ కానటువంటి కొత్త యమహాఎం టి50 అనుబైక్‌పై దేవర హరిచరణ్, ఆవుల కొండ సుదర్శన్, సుంక సుల రేవంత్ కుమార్ అనే ముగ్గురు యువకులు నెల్లూరు జిల్లా రాజు పాలెం ఎస్ వి ఇంజనీరింగ్ కాలేజీలో సర్టిఫికెట్స్ ఇచ్చు నిమిత్తం వెళ్ళుచుండగా మార్గమధ్యలో వచ్చేసరికి ముందు వెళుతున్న గిరి శ్రీధర్ ఒక్కసా రిగా కుడివైపు వలపు తిప్పగా అతివేగంగా అజాగ్రత్తగా వెనుక వస్తున్న బైక్ నడుపుతున్న ఆవుల కొండ సుదర్శన్ శ్రీధర్ బైకును ఢీకొంది. శ్రీధర్‌కు కుడికాలు విరిగిన గాయం కాగా, ముగ్గురు యువకులకు చిన్నచిన్న గాయాలు అయ్యామి.108లో రాపూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకులు శ్రీకృష్ణుని అవతారంలో ఉన్న ఉత్సవమూర్తులను కొలువుదీర్చి ప్రత్యేక అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు వేదమంత్రాల నడుమ వైభవంగా నిర్వాహించారు. భక్తులు నేత్రానందంగా దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఉపకమీషనర్, కార్యనిర్వ హణదికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి లోటు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు.అధిక సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్సించి మొక్కులు తీర్చుకున్నారు.

తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్‌డి.విల్సన్‌ను సత్కరించిన కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి : తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్‌డి. విల్సన్ ఏ.శరత్ చంద్ర.సాహితీ రంగంలో విశేష కృషి చేస్తున్న విల్సన్‌కి బాధ్యతాయుత మైన పదవి ఇవ్వడం హర్షనీయమని కృష్ణా రెడ్డి అన్నారు. కావలి వాసి కావడం విద్యార్థి జీవితం లో తన సహచరుడు కావడం ఆనంద దాయకం అన్నారు.రాజకీయ విలువల కోసం పని చేసే వ్యక్తికి పదవి ఇవ్వడం ద్వారా కూటమి ప్రభుత్వం మంచి సందేశం ఇచ్చినట్టు అయ్యిందన్నారు. ఆయన. తెలుగు భాష ఔన్నత్యం పెంచడానికి ఈ పదవి ఉపకరిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు బిజెపి సీనియర్ నాయకులు కుట్టు బోయిన బ్రహ్మానందం, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల మురళీకృష్ణ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ మాల్యాద్రి, బిజెపి కావలి ఒకటవ పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రైవేట్ థియేటర్ ను ప్రారంభించిన కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి:పట్టణంలోని జీడి కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ థియేటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శనివారం పాల్గొని రిబ్బన్ కట్ చేసి దియేటర్ ను ప్రారంభించారు. మంచి వసతులు కల్పించి అందరి ఆదరాభిమానాలు చూరగోనాలని దియేటర్ యాజమాన్యానికి ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, కండ్లగుంట మధుబాబు నాయుడు, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలో వెలసియున్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామిని శనివారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు ఎమ్మెల్యేకి స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు.ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులకు వేద పండితులు, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు.స్వామివారి దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి అన్నదాన ప్రసాద భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు ప్రగడ శ్రీనివాసులు, చుండి అక్కయ్య, కాకుమాని హర్ష కుమార్ శనివారపు మాల్యాద్రి, కామినేని అశోక్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రమైన కలువాయిలో బస్టాండ్ సెంటర్‌లో యుటిఎఫ్ కార్యాలయంలో శనివారం పొదలకూరుకి చెందిన ఉన్నతి సర్జికల్ కేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు, వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు పలు రకాల వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీప్తి, డాక్టర్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాపూరమ్మ తిరునాళ్ళలో అమ్మవారికి పూలంగి సేవ

విశాలాంధ్ర - రాపూరు : రాపూరులోని రాపూరమ్మ తిరునాళ్ళలో రెండవ రోజు శనివారం ఉదయం10గంలకు పోతురాజు ముగ్గు,ఉదయం 11 గంటలకు పూలంగి సేవ,మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన మహోత్సవం లో వందలాది మంది భక్తులు అన్ని ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం సిద్దలయ్య సెంటర్ నుండి మెళ తాళాల మధ్య యువత ఊత్సహంతో కెరింతలతో గంగ పెట్టిన ఊరెగింపుతో అమ్మవారి ఆలయం దాతలుకు చెరింది.చివరి రోజు ఆదివారం గ్రామ పోంగళ్ళు.సాయంత్రం గ్రామోత్సవం జరుగునని ఆలయ కార్యనిర్వహకులు తెలిపారు.

పెంచలకోన క్షేత్ర దేవస్థాన నిత్య అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో శ్రీవార్ల నిత్య అన్నదాన పథకానికి కడపకు చెందిన డాక్టర్ విజయ కిషోర్ రెడ్డి దంపతులు రూ.1,50,000 చెక్ రూపంలో ఉపకమిషర్, కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీని వాసులరెడ్డికి అందజేశారు.

యాదవ ఎంప్లాయిస్ అండ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-కావలి : పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి కల్యాణ మండపంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి పాల్గొన్నారు. శ్రీకృష్ణుడి గొప్పతనాన్ని ఈ సందర్భంగా వివరించారు. పెడరేషన్ నాయకులు ఎమ్మెల్యేకు మోమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు.

భగవాన్ వెంకయ్య స్వామికి పంచామృత అభిషేకం

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు చెర్లోపల్లి రైల్వేగేట్ సమీపాన వెలసిన శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి ఆలయంలో శనివారం పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా స్వామి దేవస్థానం వద్ద భారీ అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా గందల్ల కృష్ణయ్య, అన్నపూర్ణమ్మ అర్చకులు శ్రీనివాసులు వ్యవహరించారు.

శ్రీ గోపాల్ కృష్ణ మందిరంలో కృష్ణా అష్టమి వేడుకలు



విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీ పరిధిలోని మద్దులమడుగు సెంటర్‌లోని శ్రీ రాధా సమేత శ్రీగోపాల కృష్ణస్వామి దేవస్థానంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ చైర్మన్ శ్రీకి రెడ్డి శశిధర్ రెడ్డి దంపతుల ఆద్వర్యంలో శ్రీ రాధా సమేత శ్రీ గోపాల కృష్ణుని తిరు కళ్యాణ మహెూత్సవాన్ని నేత్రానంద భరితంగా భక్తులు దర్శించుకోన్నారు. ప్రదాన అర్చకులు హరి స్వామి మత్రోత్సవాల మధ్య మగళ వాయిద్యాలు, భాజా భజంత్రీల నడుమ మాగళ్యధారణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్ల తిరుకళ్యాణ మహెూత్స వీక్షించి పునీతులయ్యారు.అనంతరం మధ్యాహ్నం భక్తులకు ఆలయ చైర్మన్ శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఉచిత బస్సు ప్రారంభోత్సవం..డిఎంకు ధన్యవాదాలు

విశాలాంధ్ర -రాపూరు : కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్‌లో భాగంగా రాపూరు మండలంలోని ఏపిఎస్ ఆర్టీసిలో స్త్రీ శక్తి పథకం మహిళలకు ఉచిత ప్రయాణం డిపో మేనెజర్ వై.అనిల్ కుమార్ ప్రతిష్టాత్మకంగా జరిపిన ప్రారంభోత్సవానికి వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా మహిళలకి శ్రీ శక్తి బస్సులు ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి మహిళలకి భరోసా ఆర్థికంగా చాలా ఉపయోగపడుతుంది. ఇందులో భాగంగా కూటమి ప్రభుత్వంలో ఉన్న రాపూరు మండల నాయకులు, ముఖ్యంగా రాపూరు మండల జనసేన వీర మహిళా అధ్యక్షురాలు, మండల వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ కొండాపురం కస్తూరి డిఎం అనిల్ కుమార్‌కు శాలువాతో పుష్పగుచ్ఛంలు అందజేసి ధన్యవాదాలు తెలియజేసారు

గౌతు లచ్చన్నకు నివాళులు అర్పించిన విపిఆర్ దంపతులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ మంత్రివర్యులు గౌతు లచ్చన్న ఆదర్శప్రాయుడని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు అన్నారు. శనివారం సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా విపిఆర్ నివాసంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. గౌతు లచ్చన్న సేవలను గుర్తిస్తూ సీఎం చంద్రబాబు ఆయన జయంతిని అధికారికంగానిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న,వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, ఆచార్య గోగినేని రంగా మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొన్నారన్నారు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవులు నిర్వహించారన్నారు. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమని వివరించారు.

ఎస్ఎల్‌జీ హాస్పిటల్స్, అజెంక్య డీవై పాటిల్ కీలక ఒప్పందం

విశాలాంధ్ర-నెల్లూరు : ఎస్ఎల్‌జీ హాస్పిటల్స్, అజెంక్య డీవై పాటిల్ హెల్త్‌కేర్ సంస్థలు ఒక వ్యూహాత్మక నిర్వహణ ఒప్పందంపై సంతకాలు చేశాయి. దీని ద్వారా హైదరాబాద్‌లోని నిజాంపేటలో 800 పడకల అత్యాధునిక మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రిని కలిసి నిర్వహిస్తాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలకు తక్కువ ఖర్చుతో మంచి వైద్యం అందించడమే ఈ రెండు సంస్థల లక్ష్యం. ఈ కొత్త ఆసుపత్రిలో అత్యవసర చికిత్స, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వాటికి మంచి వైద్యం అందుబాటులో ఉంటుంది. దీనివల్ల ఈ ప్రాంత ప్రజలకు వైద్యం కోసం వేరే చోటుకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. ఈ సందర్భంగా ఎస్ఎల్‌జీ హాస్పిటల్స్ చైర్మన్ దండు శివ రామ రాజు మాట్లాడుతూ అంద రికీ మంచి వైద్యం అందించాలనే తన కల ఈ ఆసుపత్రితో నెరవేరు తుందని అన్నారు. అజెంక్య డీవై పాటిల్ హెల్త్‌కేర్ చైర్మన్ డాక్టర్ అజెంక్య పాటిల్ మాట్లాడుతూ ఈ ఒప్పందం వల్ల రెండు సంస్థల సేవలు విస్తరించి, హైదరాబాద్ ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని చెప్పారు. ఈ ఒప్పందానికి యూకేలోని ఆప్టిమస్ ఇన్వెస్ట్‌మెంట్స్ అనే సంస్థ సలహాలు ఇచ్చింది. ఈ సంస్థకు చెందిన అభయ్ అహుజా ఈ భాగస్వామ్యం దేశంలోనే ఇతర ఆరోగ్య సంస్థలకు ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు. ఈ ఆసుపత్రి వల్ల హైదరాబాద్ వైద్య కేంద్రంగా మరింత బలోపేతం అవుతుంది. అలాగే, ప్రజలకు సరసమైన ధరల్లో, నమ్మకమైన వైద్య సేవలు అందుతాయి.

16న మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆదాయం రూ.16,30,248

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీలో కొలువు దీరి ఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంను దర్శించు కొనుటకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి మొక్కలు తీర్చుకొన్నారు.ఈ శనివారం భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవస్థానం నకు వచ్చిన ఆదాయం రూ.16,39,248 ఆదాయం వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయ కార్యనిర్వాహనాదికారి ఎస్.చంద్రశేఖర్ తెలిపారు.అష్టోత్రం రూ.10,600, కుంకుమార్చన రూ.20,640, తలనీలాలు రూ.60,825,వాహన పూజల రూ.5,280 లు, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.5,52, 900, స్థల పురాణం ద్వారా రూ.560లు, రూము అద్దెలు ద్వారా రూ.33,910, కవర్లు ద్వారా రూ.12,500లు, లడ్డూ ప్రసాదం ద్వారా రూ2,80, 960లు,అన్న ప్రసాదముద్వారా రూ.6,26,957, ఇతర విరాళాలు. రూ, 20,016లు, వివాహాల ద్వారా రూ.5,000లు,మొత్తం రూ.16,30,248ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

తెలుగు రాష్ట్రాల వారి వద్ద ఆయిల్ కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వ్యాపారుల వద్ద నుండి ఎడిబుల్ ఆయిల్ రాష్ట్రంలోని మిగిలిన వారు కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎడిబుల్ ఆయిల్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. కృష్ణపట్నం పోర్టు పరిధిలోని ఎడిబుల్ ఆయిల్ ఫ్యాక్టరీ నుండి బెంగళూరు, చెన్నై కు చెందిన బడా వ్యాపారస్తులు ఆయిల్ ముందుగానే పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి నిల్వచేసి దానిని రేట్లు పెరిగాక తిరిగి ఆంధ్ర తెలంగాణ డీలర్లకు ఫ్యాక్టరీ రేటు కంటే కొంతమేర తగ్గించి అమ్మడం వల్ల రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఈ విషయాన్ని వ్యాపారస్తులు అర్థం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఎడిబుల్ ఆయిల్ అసోసియేషన్ అధ్యక్షులు సన్నారెడ్డి పెంచల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరినాథ్, ట్రెజరర్ చక్రపాణి లు తెలిపారు. ఇతర రాష్ట్రాల దోపిడీకి అలవాటు పడిన కొందరు వ్యాపారస్తులు వారి వద్ద కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈ విషయంపై గత నెలలో కడపలో ఆంధ్రప్రదేశ్ ఇడుపుల ఆయిల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఇతర రాష్ట్రాల వారు బల్కుగా కొనుగోలు చేసి దానిని తిరిగి అమ్మడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని ఆ సమావేశంలో తెలియజేయడం జరిగిందన్నారు. కర్ణాటక తమిళనాడు బల్క్ డీలర్ల వద్ద ఏ ఒక్కరు కూడా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ వారు కొనుగోలు చేయవద్దని నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు. అయితే తమ యూనియన్లో లేనటువంటి వారు కొందరు తమిళనాడు బెంగుళూరు బల్క్ వ్యాపారులకు అనుగుణంగా తమ అసోసియేషన్ పై ఆరోపణలు చేయడం జరిగిందన్నారు. ఆమ్ అసోసియేషన్ లేని వారు అలా మాట్లాడటం విచారకర్మన్నారు. ఆ వ్యక్తి తమిళనాడు కర్ణాటక ఆయిల్ దోపిడిదారులకు అనుకూలంగా ఉండి తమపై ఆరోపణలు చేయడం జరిగిందన్నారు. తమపై చేసిన ఆరోపణలను తమకు పూర్తిస్థాయిలో వివరణ ఇవ్వాలని అతని కోరడం జరిగిందని లేకపోతే కోర్టు ద్వారా డ్యామేజ్ సూట్ కూడా వేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. తమ స్టేట్ అసోసియేషన్ దెబ్బకొట్టే విధంగా ఆ వ్యక్తి ప్రవర్తించాడన్నారు. అసోసియేషన్ పై మోపిన అభియోగాలపై రికార్డు పరమైనటువంటి వివరణ ఇవ్వాలని లేకపోతే అతనిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఆ మోసేషన్ తప్పు చేస్తే చర్యలు తీసుకునేందుకు తాము సిద్దమని తెలిపారు. ఇతర రాష్ట్రాల డాన్ల వద్ద చేయడం తెలుగు రాష్ట్రాల వ్యాపారులకు నష్టదాయకమని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని తెలుగు రాష్ట్రాల డీలర్ల వద్దనే ఆయిల్ కొనుగోలు చేయాలని ఆరు కోరారు. ఎవరి వ్యాపారం వాడు చేసుకోవాలని ఒకరు వ్యాపారానికి మరొకరు అడ్డు రాకూడదు అన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు వెంకటస్వామి, లక్ష్మీనారాయణ, సురేష్, కృష్ణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పూజితకు దేవుని ప్రసాదం అందజేసిన గుర్రం ప్రభాకర్

విశాలాంధ్ర-మనుబోలు :మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కూతురు కాకాణి పూజితకి రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రసిడెంట్ పదవి వచ్చినందుకు, కొమ్మలపూడి యువ నాయకుడు గుర్రం ప్రభాకర్ యాదవ్ పెంచల కొన్న నరసింహ స్వామి ప్రసాదం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజులో ఉన్నత పదవులు కాకాణి పూజిత పొందాలని కోరుకుంటూ, పూజితకి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎపుడు ఉండాలని కోరుకుంటున్నాను.

విశిష్ట సేవలకు ప్రశంసాపత్రం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సమాచార పౌర సంబంధ శాఖలో మూడు దశాబ్దాలుగా విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను ఎ పి ఆర్ ఒ అళహరి రవీంద్ర బాబుకు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ ప్రశంసా పత్రం అందచేశారు. అలాగే సమాచాం శాఖలో ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్ (వీడియో గ్రాఫర్)గా ఉత్తమ సేవలు అందిస్తున్న షేక్ కాలేషా కూడా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

సర్దార్ గౌతు లచ్చన్న అసాధరణ వ్యక్తి :కావలి ఎమ్మెల్యే దగుమాటి

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణంలో సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌతు లచ్చన్న సాధారణ కుటుంబంలో పుట్టినా అసాధారణ వ్యక్తిత్వాన్ని చూపించి, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడారన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి అని పేర్కొన్నారు. సర్దార్ వల్లభభాయి పటేల్ తర్వాత సర్దార్ బిరుదు పొందిన ఏకైక తెలుగువాడు గౌతు లచ్చన్న అని, ఆయన అకుంఠిత దీక్ష, పట్టుదల, పోరాట పటిమ వల్లే ఈ బిరుదు లభించిందన్నారు. స్వాతంత్ర సమరంలో 43 రోజుల పాటు జైలు శిక్ష అనుభవించడం ద్వారా ఆయన దేశభక్తిని చాటుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మూడు సార్లు, ఎమ్మెల్యేగా పలుమార్లు ఎన్నికై ప్రజాసేవ చేసిన లచ్చన్న కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కాకుండా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన మహానుభావుడన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. వృత్తిరీత్యా గౌడుకైనా, మద్యపానం వల్ల ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని భావించి, సమాజ భవిష్యత్తు కోసం మద్యపానాన్ని నిషేధించాలని పోరాడిన ధీరుడు లచ్చన్న అని, ఆయన చూపిన మార్గంలో నడవడం మన అందరి బాధ్యత అని అన్నారు. లచ్చన్న జీవితం ఒక స్ఫూర్తి దీపం అన్నారు. సామాజిక న్యాయం, పేదల అభ్యున్నతి, సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు కావలి ప్రజలకు ఒక స్ఫూర్తిదాయక సందర్భమయ్యాయని, ఆయన కలల సాకారం కోసం రాజకీయ రంగంలో, ప్రజాసేవలో తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సమాజ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
నెల్లూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, టి.పి. గూడూరు, ఇందుకూరిపేట, వెంకటాచలం, పొదలకూరు, సంగం, కోవూరు, ఎ.ఎస్.పేట, ఆత్మకూరు, చేజర్ల, అనంతసాగరం, బుచ్చిరెడ్డిపాళెం, అల్లూరు, కొండాపురం, సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు, గుడ్లూరు, సైదాపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబర్లు: 8074872332